# యోగ జీవన తరంగిణి


April 2022 Issue

## శుభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు



"నీ శ్వాస మార్చుకో నీ సమాజం మారుతుంది."

Sri Swamy Ramananda Siddhayoga Jnanapeetam, Ramannavalasa, AP




# శుభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు



# శుభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు






# శుభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు




# శుభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు



Candid shot of Sri Gurudev



**శుభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు**

* ఆత్మ నమస్కారం *

1. భలే మంచి యోగం - పసందైనా యోగం
   పూర్వ జన్మ పున్నెపు ఈ యోగం - పరిపూర్ణ యోగం ॥ పూర్వ ॥
2. వెద శాస్త్రము లన్నిటిలోనా - వెదకి అసి నట్టి యోగం.
   అంతర్ముఖ సందులా నోటు - శాశ్వతంబుగా నిలిచినా యోగం
3. ఎరుక మరుపులు కాని యోగం - ఏకమై తానున్నా యోగం
   గురుని జేరి శరణను వారికి - పరమా పదమై వెలిగే యోగం
4. నూతనం బనరాని యోగం - సనాతనంబై వెలిగే యోగం
   శివ రామ సంధులు చెసి నట్టి - పైకి కిందికి చేసే యోగం.
5. అస్త్రములచే నొప్పని యోగం - శాస్త్రముల ఖండింపని యోగం
   ఎండ వానల గాలులా నంటక - ఎల్లాకాలము న్నా యోగం.
6. రిషులన్ని కుమారుండు ఇలలో - మైకేలంగా దొరికినా యోగం.
   ఇల్లా పెళ్లాంలా మరుకు మూఢి - ఎలిలి తెకా చెప్పినా యోగం.

ఆమంద రాజ్ కుమార్










Honey comb from Ashramam garden






శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు


## Guntur ప్రాంత వాస్తవ్యులకు శుభవార్త! అందరు ఆహ్వానితులే !

## శ్రీ శ్రీ శ్రీ సిద్ధయోగి సద్గురు Dr. స్వామి అంతర్ముఖానందులవారు

**కామన్నవలస శ్రీ స్వామి రామానంద సిద్ధయోగ జ్ఞాన పీఠాధిపతి విచ్చేయుచున్నారు.**

అన్ని రోగాలకు ఉపశమనము, ఆధ్యాత్మిక పురోగతి, అంతర్జ్యోతి దర్శనము తద్వారా కైవల్య ప్రాప్తి, శాశ్వతమైన ఆనందాన్ని పొందండి – జీవన్ముక్తులు కండి. ఇదే భగవద్గీత లో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన ప్రాణాయామం, ఇదే నిజమయిన ప్రాణాయామం. శ్రీ స్వామీజీ ప్రపంచ వ్యాప్తంగా ఈ విద్యను ప్రసాదిస్తున్నారు.

www.antarmukhananda.org
https://www.youtube.com/c/ANTARMUKHANANDACHANNEL



## కార్యక్రమం

**సత్సంగము**

తేది: **12-04-2022** సాయంత్రం : 5:00 గంటల కు

**బ్రహ్మోపదేశము . సిద్దయోగ దీక్ష**

తేది: **13-04-2022** ఉదయం 8:30 గంటలకు

Address: Address: H.no--5-66-211

3/3 Ashok Nagar, Near Lakshmi puram

Guntur

కార్యక్రమం తరువాత అల్పహారం

**Contact Ph Numbers: Ranganayakamma garu**

**96760 18065**

Sri Swamy Ramananda Siddhayoga Jnana Ashramam Guntur Branch




శ్రీరస్తు　　శుభమస్తు　　అవిఘ్నమస్తు


## Tirupati ప్రాంత వాస్తవ్యులకు శుభవార్త! అందరు ఆహ్వానితులే !

## శ్రీ శ్రీ శ్రీ సిద్ధయోగి సద్గురు Dr. స్వామి అంతర్ముఖానందులవారు

**కామన్నవలస శ్రీ స్వామి రామానంద సిద్ధయోగ జ్ఞాన పీఠాధిపతి విచ్చేయుచున్నారు.**

అన్ని రోగాలకు ఉపశమనము, ఆధ్యాత్మిక పురోగతి, అంతర్జ్యోతి దర్శనము తద్వారా కైవల్య ప్రాప్తి, శాశ్వతమైన ఆనందాన్ని పొందండి – జీవన్ముక్తులు కండి. ఇదే భగవద్గీత లో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన ప్రాణాయామం, ఇదే నిజమయిన ప్రాణాయామం. శ్రీ స్వామీజీ ప్రపంచ వ్యాప్తంగా ఈ విద్యను ప్రసాదిస్తున్నారు.

www.antarmukhananda.org
https://www.youtube.com/c/ANTARMUKHANANDACHANNEL



## కార్యక్రమం

### బహిరంగ సత్సంగము

తేది: **15-04-2022** సాయంత్రం : 5:00 గంటల కు
Address: Sri Balaji Drug Traders Welfare Bhavan, Srinivasa Nagar, Varadaraj Nagar, Tirupati

### బ్రహ్మోపదేశము . సిద్దయోగ దీక్ష

తేది: **16-04-2022** ఉదయం 8:30 గంటలకు
Address: Sri Vishnu Nivasam Apartment, Door No 401, రాయలవారివీధి, ఎర్రమిట్ట Tirupati

**Contact Ph Numbers: Anil garu 9642 526162**
**Kusuma garu 8919 754107 * Balaji garu 9492 376512**
**Tharakanath garu 9247 111427**

Sri Swamy Ramananda Siddhayoga Jnana Ashramam Tirupati Branch




శ్రీరస్తు     శుభమస్తు     అవిఘ్నమస్తు


## Nellore ప్రాంత వాస్తవ్యులకు శుభవార్త! అందరు ఆహ్వానితులే !

## శ్రీ శ్రీ శ్రీ సిద్ధయోగి సద్గురు Dr. స్వామి అంతర్ముఖానందులవారు

**కామన్నవలస శ్రీ స్వామి రామానంద సిద్ధయోగ జ్ఞాన పీఠాధిపతి విచ్చేయుచున్నారు.**

అన్ని రోగాలకు ఉపశమనము, ఆధ్యాత్మిక పురోగతి, అంతర్జ్యోతి దర్శనము తద్వారా కైవల్య ప్రాప్తి, శాశ్వతమైన ఆనందాన్ని పొందండి – జీవన్ముక్తులు కండి. ఇదే భగవద్గీత లో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన ప్రాణాయామం, ఇదే నిజమయిన ప్రాణాయామం. శ్రీ స్వామీజీ ప్రపంచ వ్యాప్తంగా ఈ విద్యను ప్రసాదిస్తున్నారు.

www.antarmukhananda.org
https://www.youtube.com/c/ANTARMUKHANANDACHANNEL



**Contact Ph Numbers:**
**Madhu garu 6302636628,**
**Venkataramireddi garu**
**9550796439, 9440902518**

## కార్యక్రమం

### బహిరంగ సత్సంగము

తేది: **13-04-2022** సాయంత్రం : 5:00 గంటలకు
Address: Sri Dhanvantari mahaa pyramid dhyana kendram, 7th cross road,Lecturer's Colony, Magunta Layout, Near Navaneetha park, Nellore

### బ్రహ్మోపదేశము . సిద్దయోగ దీక్ష

తేది: **14-04-2022** ఉదయం 8:30 గంటలకు
Address: Sri Venkataramireddy garu DRK castel apartment, Flot no: 401, Vanamthopu 3rd line, Near ISKON temple, Annamaiah circle to Golagamudi Road, Nellore.

Sri Swamy Ramananda Siddhayoga Jnana Ashramam Nellore Branch

Nellore Speech sent by Madhu — MC Dr. Vydehi

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ఓం సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి అంతర్ముఖానంద పరబ్రహ్మనే నమః,
ఓం బ్రహ్మర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద పరమహంస పరబ్రహ్మనే నమః,
ఓం బ్రహ్మర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి శివానంద పరమహంస పరబ్రహ్మనే నమః,
ఓం సద్గురు శ్రీ కృష్ణ పరమాత్మ పరబ్రహ్మనే నమః.

పూజ్య గురుదేవులు సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి అంతర్ముఖానంద గురువు గారికి మరియు అమ్మ గారికి ఆత్మ నమస్కారములు, ఇచ్చటికి విచ్చేసినటువంటి ఆత్మ స్వరూపులు అందరికీ ఆత్మ నమస్కారములు.
ఈరోజు ఎంతో సుదినం మన అందరిని అనుగ్రహించి బ్రహ్మవిద్యను మనకు ఉపదేశించి మన అందరిని తరింప చేయడానికి పూజ్య గురుదేవులు గారు నెల్లూరు నగరానికి విచ్చేసినారు, గురువుగారి గురుపరంపర మరియు బ్రహ్మ విద్య గురించి కొంత వివరించేందుకు గురువు గారిని అనుమతి కోరుతున్నాను.

సృష్టి పుట్టినప్పుడు పరమాత్మ సూర్యభగవానునికి ఉపదేశించిన బ్రహ్మవిద్య, త్రేతాయుగంలో వశిష్ట మహాముని శ్రీరామచంద్రునికి బోధించిన బ్రహ్మవిద్య, ద్వాపరయుగంలో శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీత రూపంలో అర్జునునకు ఉపదేశించిన బ్రహ్మవిద్య,

మరలా ఈశ్వర మతం పునరుద్ధరణ కొరకు 18 మంది సిద్ధపురుషులు చేత ఎన్నుకోబడిన సిద్ధ సమాజ వ్యవస్థాపకులు పరమ గురుదేవులు బ్రహ్మర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి శివానంద పరమహంసల వారికి, సిద్ధ పురుషులు ఈ యోగాన్ని అందించారు. దేశవిదేశాలలో 5 లక్షల మందికి పైగా ఈ అపర వాల్మీకి ఈ యోగ విద్యను అందించారు.
వారి శిష్యులలో అగ్రగణ్యుడు త్రిమూర్తి స్వరూపులు అయినా బ్రహ్మర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద పరమహంసల వారు "శ్రీ స్వామి రామానంద సిద్ధ యోగ జ్ఞాన ఆశ్రమము" ను కామన్న వలస విజయనగరం జిల్లాలో స్థాపించి ఈ విద్యను ముందుకు తీసుకువెళ్లే అనేక గ్రంథాలను రచించారు.
వారి శిష్యులలో అగ్రగణ్యులు అయినా సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి అంతర్ముఖానందుల గురువు గారు అజ్ఞానంలో ఉన్న మనందరినీ జ్ఞాన మార్గంపైపు నడిపేందుకు సంకల్పించి ఉన్నారు.

భగవద్గీత లో శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పిన ప్రాణాయామం, ఇదే నిజమైన ప్రాణాయామం, అన్ని రోగాలకు ఉపశమనము ఆధ్యాత్మిక పురోగతి, అంతర్ జ్యోతి దర్శనం,తద్వారా కైవల్య ప్రాప్తి, శాశ్వతమైన ఆనందాన్ని పొందేందుకు గురువు గారు మనకు ఈ విద్యను ప్రసాదించడానికి విచ్చేసి ఉన్నారు.

<u>సద్గురు శ్రీ అంతర్ముఖానందుల వారి సంగ్రహ జీవిత చరిత్ర:</u>

సద్గురు అంతర్ముఖానందుల వారి పూర్వ నామధేయం "శ్రీ వండాన వెంకటేశ్వర రావు గారు" శ్రీకాకుళం జిల్లా "బురిడి కంచరాం" గ్రామంలో 1951 సెప్టెంబరు 13వ తేదీన భాద్రపదమాసం శ్రవణా నక్షత్రం లో "దాలినాయుడు, లక్ష్మీ నరసమ్మ " దంపతుల పుణ్యఫలముగా జన్మించినారు. ప్రతిరోజు నాలుగు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళి లో "లోలుగ" అనే గ్రామంలో ప్రాథమిక విద్యను అభ్యసించారు, బాల్యము నుండి గురువుగారు ప్రతిభావంతులు SSLC పాసయ్యాక ఉపాధ్యాయుల ప్రోద్బలంతో తల్లిదండ్రులు వారిని PUC చదివేందుకు విజయవాడలోని "లయోలా" కాలేజీలో చేర్పించారు. అనంతరం విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కళాశాల నుండి MBBS లో చేరి చివరి సంవత్సరంలో సర్జరీ విభాగములో రెండు స్వర్ణ పతకాలు సాధించి కోర్సు పూర్తి చేసినారు.

అనంతరం ఉన్నత విద్యను అభ్యసించటానికి అన్ని అర్హతలు ఉన్నా మెరిట్ ప్రకారం " MS General Surgery, MS Orthopaedic " సీట్లు వచ్చినప్పటికీ అందులో చేరలేదు. బాహ్య విద్య లపై అనాసక్తత వలన ఏజెన్సీ ప్రాంతంలోని సీలేరులో ప్రైవేటు వైద్యునిగా ప్రారంభించి రెండు సంవత్సరముల పాటు అక్కడ గిరిజనులకు వైద్య సేవలు అందించారు. తరువాత విజయనగరం జిల్లా లో ప్రభుత్వ వైద్య అధికారిగా ఉద్యోగం పొందారు. తండ్రిగారి ఆజ్ఞానుసారము పార్వతీదేవి గారిని వివాహమాడారు. సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తుండగా ఒక స్నేహితుని ద్వారా "శ్రీ స్వామి రామానంద పరమహంసల" గురువుగారి గురించి తెలుసుకొని 1978లో మొదటి సారిగా వారి దర్శనార్థం కామన్న వలస ఆశ్రమానికి వచ్చారు. వారి బోధనలు విన్నాక వారికి స్వామీజీ పై అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగాయి, స్వామీజీ కూడా అత్యంత వాత్సల్యంతో వారిని శిష్యులుగా స్వీకరించి 1979 మే 1వ తారీకున ఆది శంకరాచార్యుల జయంతి నాడు బ్రహ్మోపదేశం గావించారు.

ఆనాటి నుంచి శ్రీ గురూజీ గారి జీవనశైలిలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి ప్రాపంచిక వ్యవహారాల పట్ల అనాసక్తత తో వుంటూ తాత్విక చింతనతోనే ఎక్కువ కాలం గడిపేవారు. స్వామీజీ పై ఉన్న భక్తికి ఫలముగా వారికి బదిలీ అయ్యి ఆశ్రమానికి అత్యంత సమీపంలో ఉన్న బాడంగి PHC లో 15 సంవత్సరము పనిచేసే అవకాశం లభించింది. స్వామిజి దర్శనార్థం గురూజీ తరచుగా ఆశ్రమానికి వెళుతూ ఉండేవారు. స్వామీజీ సమక్షంలో ఉన్నంతసేపు వారి వాక్కులను శ్రద్ధగా ఆలకిస్తూ, మిగిలిన సమయంలో వారు ఉపదేశించిన యోగ విద్యను తీవ్రంగా సాధన చేస్తూ, వారు బోధించిన వేదాంత రహస్యాలను విచారణ చేస్తూ అతి కొద్ది రోజులలోనే వారికి అత్యంత ప్రియ శిష్యులయ్యారు. వారిరువురి మధ్య గురుశిష్యుల బంధం తీవ్రతరమై ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంతదై, చివరికి నిత్యం స్వామీజీ సేవలోనే ఆనందించే లక్ష్యంతో గురూజీ వారి ధర్మపత్ని, కుమార్తె, కుమారుడు లతో సహా ఆశ్రమానికి వచ్చి స్థిరపడ్డారు. ఇక ఆ పుణ్య దంపతుల దైనందిన జీవితం స్వామీజీ సేవలోనే ముడిపడి ఉండేది. భక్తిశ్రద్ధలతో స్వామీజీ సేవలో అను నిత్యం తరిస్తూ స్వామీజీ ప్రేమను అనుగ్రహాన్ని సంపూర్ణంగా సాఫల్యం చేసుకున్నారు. స్వామీజీ వారిని సేవించడం లో అమ్మగారి తోడ్పాటు ఎంతో ఉండేదని పలు సందర్భాల్లో గురూజీ అంటూ ఉండేవారు, ఎప్పుడు బ్రహ్మ చింతనతో ఉండే స్వామీజీకి మాతృ శ్రీ పార్వతమ్మ గారు ఆహారాదులు స్వయంగా సమకూర్చేవారు. అమ్మగారు స్వామీజీ వారిని అత్యంత

ఆప్యాయంగా బాధ్యతగా సాగిన తీరు చూస్తే వారి పేరు, స్వామీజీ గారి మాతృమూర్తి పేరు ఒకటే కావడం యాదృచ్ఛికం కాదేమో అనిపిస్తుంది.

స్వామీజీ గారి అనుగ్రహంతో అత్యంత బాధ్యతాయుతమైన వైద్య వృత్తిలో విధులను సమర్థవంతంగా నిర్వహించి ఎందరినో రోగాల నుండి విముక్తి చేసి ఉత్తమ వైద్య అధికారిగా ఐదుసార్లు ప్రభుత్వ పురస్కారాలను పొందారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా,రీజనల్ డైరెక్టర్ విశాఖపట్నం గా పదోన్నతులు పొంది పదవి విరమణ నాటి నుండి పూర్తి సమయం ఆశ్రమంలోనే గడుపుతున్నారు.

గురు శిష్య సంబంధం లో అత్యంత ప్రధానమైనది విశ్వాసం, గురువర్యుల పట్ల అత్యంత విశ్వాసంతోనే వారు స్వామీజీ గురుత్వాన్ని పూర్తిగా పొందగలిగారు. ప్రతి పరీక్షలోనూ విజయం సాధించేవారు,కఠినమైన పరీక్ష సమయాలలో సైతం సాధనను తీవ్రతరం చేసి విజయం సాధిస్తూ తోటి శిష్యులకు మార్గదర్శకులయ్యారు. గురూజీ ని ఎల్లప్పుడూ డాక్టరు అని సంబోధిస్తూ ఉండే స్వామీజీ గురూజీ గురించి మాట్లాడుతున్నప్పుడు మా డాక్టరు మా డాక్టరు అంటూ చెప్పే మాటలలో వారి ప్రేమ వ్యక్తమయ్యేది, నేను డాక్టరు ఒకటే అంటూ పలుమార్లు స్వామిజీ పలికిన మాటలు వారి మధ్య అభేదాన్ని వెల్లడించేవి. గురూజీ సంకల్పం శిలాసదృశ్యం ఏ కార్యం మొదలు పెట్టినా అకుంఠిత దీక్షతో నిర్విరామ కృషి తో దాన్ని సాధించడం వారి నైజం.


గురువే నిత్యుడు,శాశ్వతుడు అనే నిజగురు తత్వాన్ని ఆవిష్కరించిన శ్రీ గురూజీ చదువు, విజ్ఞానం, సంస్కారం గురు సేవకు ఉపయోగపడి నప్పుడే వాటికి సార్ధకత చేకూరుతుందన్నారు. గురుసేవ విషయంలో తృప్తి చెంద కూడదని, శిష్యులు గురువు యొక్క విరాట్ స్వరూపము అని బోధించేవారు .

వైద్యులుగా పదవీ విరమణ పొందినప్పటికీ భవ రోగాల బారిన పడిన వారికి, తత్వ బోధన ద్వారా స్వస్థత కలిగిస్తూనే ఉన్నారు.

గురుదేవులు శ్రీ స్వామి రామానంద పరమహంస వారిచే త్వమేవాహం అని ప్రకటింపబడి ఆశ్రమ పీఠాధిపతిగా,బ్రహ్మవిద్య సాంప్రదాయ సద్గురువుగా, సకల జీవుల శ్రేయ ప్రదాతగా, ఆశ్రమ బాధ్యతలను, శిష్యుల అభ్యున్నతిని గురుతర బాధ్యతగా నిర్వహిస్తున్నారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం లో తల్లిని ఎలా గౌరవించాలో పాదాభివందనం ద్వారా శిష్యులకు మార్గదర్శకము చేసే తనయుడిగా, తండ్రిగా, భర్తగా, సదా గురు స్మరణము ద్వారా శిష్యులకు కర్తవ్యం బోధించే గురువు గా,శిష్యుల యోగక్షేమాల విషయంలో అంతా తానై నిర్వర్తిస్తూ ఉన్నారు.

Flyers distributed in Tirupati




Tour details




శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# శుభవార్త

శ్రీ గురూజీ భక్తుల కోరిక మేరకు విజయవాడ, గుంటూరు, నెల్లూరు మరియు తిరుపతి ప్రయాణిస్తున్నారు. మీ బంధు మిత్రులు ఎవరయినా ఆ పరిసర ప్రాంతాలలో ఉన్నట్లయిన వారికి తెలియచేయండి. ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఉపదేశం తీసుకుని ఉన్న వారికి ముఖాముఖి దీక్ష ఇస్తారు. ఎవరైనా బ్రహ్మోపదేశాన్ని స్వీకరించాలనుకుంటే వారికి దగ్గరగా ఉన్న సిటీ ఆర్గనైజర్స్ కి మెసేజ్ చేయవలసింది.




www.antarmukhananda.org
https://www.youtube.com/c/
ANTARMUKHANANDACHANNEL

Vijayawada
11-04-22 5:00 PM satsang
12-04-22 8:30 AM upadesam
Contact: Sharat ji 89859 08607

Guntur
12-04-22 5:00 PM satsang
13-04-22 8:30 AM upadesam
Contact: Ranganayakamma ji 96760 18065

Nellore
13-04-22 5:00 PM satsang
14-04-22 8:30 AM upadesam
Contact: Madhu ji 63026 36628
Venkataramireddi ji
9550796439, 9440902518

Thirupathi
15-04-22 5:00 PM satsang
16-04-22 8:30 AM upadesam
Contact: Anil ji 9642 526162
Kusuma ji 8919 754107
Balaji ji 9492 376512
Tharakanath ji 9247 111427





Narayanarao s residence at Rajanagaram near Rajahmundry






Nagamalleswararao and family vijayawada who serves best organic food




DR.PALLAVI





## Bhavanipuram Ashramam

















Guntur—Ranganayakamma garu










Nellore—Venkatarami Reddy garu, Madhu garu and Dr. Vaidehi garu








Sri Ammagari Birthday celebration





Sri Ammagari Birthday celebration








ఓం శ్రీ గురుభ్యోనమః








Crompton









PYRAMID SPIRITUAL SOCIETIES MOVEMENT
INDIA
BE A LIGHT UNTO YOURSELF


PYRAMID SPIRITUAL SOCIETIES MOVEMENT
INDIA

Tirupati—Kusuma garu, Latharaju garu, Tharakhnath garu, Deena garu






































Antarmukha Siddha yogam - Thirupathi Branch




Antarmukha Siddha yogam - Thirupathi Branch




mukha Siddha yogam - Thirupat














Siddhayogi
Sri Swamy




Our Special Thanks To
AIOCD, MUMBAI
MAIN DONORS


Thirupathi


Thirupathi


Antarmukha Siddha yogam - Thirupathi Branch





Srikalahasthi—Shivaji garu















**Vijayawada—Padmaja garu residence**





**Kalavacharla dhyana jagat near Rajahmundry**














ఓం శ్రీ గురుభ్యో నమః 21/04/2022

## సద్గురు శ్రీ శ్రీ శ్రీ అంతర్ముఖానంద (శ్రీ గురూజీ) స్వామి, శ్రీ అమ్మగారి తిరుపతి TOUR విశేషాలు

మొదటి రోజు 11/04/22 సోమవారం ఉదయం 4:30 ని॥లకు నేను, అప్పారావు గారు విజయనగరం నుండి శ్రీ గురూజీ వారి వద్దకు మధురవాడ బయలుదేరాము. ఉదయం 5:00 కి చేరాము. గురుపూజ అనంతరం ఫలహారం చేసి 6:20 ని॥లకి బయలుదేరాము.

దారిలో శిష్య సోదరులైన యాదగిరి నారాయణరావు గారి ఇంటికి, (గండేపల్లి గ్రామం, హైవేకి కూతవేటు దూరంలో ఉన్నది) వెళ్లేము. ఆయన రోడ్డు మీదనే మాకోసం ఎదురుచూస్తున్నారు. ఎంతో ఆప్యాయంగా మమ్మల్ని లోపలికి ఆహ్వానించి, గురువు గారికి, అమ్మగారికి కాళ్ళు కడిగి లోపలికి తీసుకువెళ్లారు. ఆయనతో పాటుగా ఆయన కుమారుడు, కోడలు ఉన్నారు. ముందుగా శ్రీ శ్రీ శ్రీ స్వామి శివానంద పరమహంసల వారి, శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద పరమహంసల వారి ఫోటోలకి నమస్కారం చేసుకుని హాలులో కూర్చున్నాము. వెంటనే గులాబ్ జామ్ స్వీటు, ఇడ్లీ, గారెలు, పెసరట్లు పెట్టారు. ఖర్బూజ జ్యూస్ ఇచ్చారు. దారిలో త్రాగటానికి మరో Bottle లో జ్యూస్ ఇచ్చారు. అక్కడే వారి ఇంటి ముందర తిప్పతీగ (ఆకులు) మొక్క ఉన్నది. దాని ఆకులు కొన్ని తీసుకొని బయలుదేరాము 10:00 గ॥లకి. వారి గురుభక్తిని కళ్ళారా చూసాము, వారి గురుభక్తిని గురూజీ కూడా కొనియాడారు. Return journey లో ఆదివారం మధ్యాహ్నం రాజానగరం దగ్గర కేల్లచర్లలో ఒక 50 మంది పిరమిడ్ ధ్యానం చేసే శిష్యులు ఉన్నారు, వారందరూ ఈ బ్రహ్మవిద్య పట్ల ఆసక్తిగా ఉన్నారు, వారందరి కోసం ఒక గంట ఉపన్యాసం ఇవ్వాలని నారాయణరావు గారు కోరగా, శ్రీ గురూజీ వారు సరేనన్నారు. ఈ విషయాలన్నీ మాట్లాడుతూ ఉండగా, విజయవాడ దగ్గరకి వచ్చాము.

విజయవాడ శిష్యులు నాగమల్లేశ్వరరావు గారింట్లో మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేసారు. శ్రీ గురూజీ నాతో "నాయనా నాగమల్లేశ్వరరావు భక్తి అంటే ఏమిటో చూద్దువుగానివి, వారింట్లో

ఏది తిన్నా ఇట్టే అరిగిపోతుంది, ఎంత Hard food తినా సరే, కావాలంటే చూడు ఎన్ని ITEMS పెడతారో, ఎంత తిన్నా Heaviness ఉండదు." అని అన్నారు. అంతలోనే ఆయన కనిపించారు రామవరప్పాడు centre లో మా కోసం ఎదురు చూస్తూ.

ఇంత Heavy గా tiffin తిన్నాము, ఇంకేమి తింటాము అని అనుకునే సరికి, 4 రకాల కూరలు (కాకరకాయ, బెండకాయ, గోరు చిక్కుడు - కొబ్బరి, అనపకాయ), పెసరపప్పు - టమోటా, Sweet corn గారెలు, బూరెలు (చిమిలి), పచ్చడి, సాంబారు తో షడ్రసోపేతంగా భోజనం పెట్టారు. అవి ఆరగించిన తరువాత శ్రీగురూజీ, అమ్మగారు విశ్రాంతి తీసుకున్నారు, వారితో పాటుగా మేము కూడా కాసేపు విశ్రాంతి తీసుకున్నాము. 3॥ గంటలకి లేచి ప్రాణాయామం చేసుకున్నాము, 30 ని॥లు. 3:30 కి Freshup అయ్యి, 4 గంటలకి బయలుదేరడానికి సిద్ధం అయ్యేసరికి, CUSTARD sweet పెట్టారు, దానితో పాటు తమలపాకు, చెర్రీ ఇచ్చారు.

4:15 కి విజయవాడ - భవానీపురంలో నున్న ఆశ్రమానికి బయలుదేరి, 4:40 కి చేరుకున్నాము. అక్కడ శరత్ మావయ్య, శాంతక్క, మరియు ఇతర శిష్యులు శ్రీగురూజీ అమ్మగార్లని సాదరంగా ఆహ్వానించారు. లోపలికి వెళ్ళి, దీపారాధన చేసి, ఉపన్యాసానికి సిద్ధమయ్యారు శ్రీగురూజీ. 5:30 కి సుమారు 40 మంది ఉపన్యాసానికి ఎదురుచూస్తున్నారు. 6:00 కి శ్రీగురూజీ ఉపన్యాసం ప్రారంభించారు. ప్రశ్నోత్తర రూపంలో సాగిన ఉపన్యాసం, పతంజలి మహర్షి చెప్పిన అష్టాంగ మార్గాలలో ఏడవది ధ్యానం, కాబట్టి Direct గా ధ్యానం చేస్తే సరిపోతుందా అని అడిగిన ప్రశ్నకు శ్రీగురూజీ వారు చాలా చక్కగా విశదీకరించి చెప్పారు. వాటిలో నాల్గవది అయిన ప్రాణాయామం చెయ్యనిదే మిగిలిన ఏడు సాధ్యం కావని, ధ్యానం అన్నది ఒక అనుభూతి మాత్రమేనని, ప్రాణాయామం చేసిన తరువాత ధారణ చేయగా కలిగిన అనుభూతియే ధ్యానమని చెప్పియున్నారు.

మరికొన్ని ప్రశ్నల తరువాత, సుమారు 7:30 ని॥లకు ఉపన్యాసం ముగిసింది. 8 మంది Online లో ఉపదేశం తీసుకున్న వారిని శ్రీగురూజీ మరల ఉపదేశం ఇచ్చి, పరీక్ష చేసినారు. ఫలహారం చేసిన తరువాత 9:30 కి విశ్రాంతి తీసుకున్నారు, శ్రీగురూజీ, అమ్మగారు.

12/04/22 తెల్లవారుఝామున 2:00 లకి లేచి శ్రీగురూజీ, అమ్మగారు ప్రాణాయామం చేసారు 7:00 దాక. కాలకృత్యములు తీర్చుకుని 8:00 లకి గురుపూజకి సిద్ధం అయ్యారు, గురుపూజ అనంతరం ఉపదేశములకి సిద్ధం అయ్యారు శ్రీగురూజీ. 34 మంది గురూపదేశం పొందారు. అనంతరం ఫలహారం చేసి సుమారు 11:00 లకు గుంటూరు శిష్యురాలు శ్రీ రంగనాయకమ్మ గారింటికి బయలుదేరాము. 1:00 కి రంగనాయకమ్మ గారింటికి చేరుకున్నాము.

మాతోపాటుగా, విజయవాడ నుండి 4 Devotees శరత్ మావయ్య, నాగమల్లేశ్వర రావు గారు, కోటేశ్వరరావు గారు, శివరాంప్రసాద్ గారు కూడా బయలుదేరారు శ్రీగురూజీ వారి అనుమతితో.

శరత్ మావయ్య కు పూజ ఏర్పాట్లు, నాగమల్లేశ్వరరావు గారికి వంట, భోజన ఏర్పాట్లు (గురువుగారికి, అమ్మగారికి), వ్యక్తిగత ఉపచారములకు కోటేశ్వరరావు గారికి, అందరికీ సహకరించుటకు శివరాంప్రసాద్ గారికి, ఎవరి పనుల వారికి నిర్దిష్టముగా, శ్రీగురూజీ వారికి, అమ్మగారికి ఇబ్బంది కలుగకూడా ఉండుటకు గాను ఏర్పాటుచేయుటకు శ్రీగురూజీ వారి అనుమతితో నిశ్చయించుకున్నాము.

1:30 కి భోజనం చేసి 2:00 కి విశ్రాంతి తీసుకున్నారు శ్రీగురూజీ, అమ్మగారు. అనంతరం మేమందరం భోజనం చేసి 3:00 కి విశ్రాంతి తీసుకున్నాము.

గుంటూరు లో శిష్యులైన భాస్కర్ గారు, ఆయన కుటుంబ సభ్యులు, నాగేశ్వరరావు (మంగళగిరి), తిలక్ గారు, గుప్త గారు, CI గారు వీరందరూ శ్రీగురూజీ, అమ్మగార్లను దర్శించుకుని వెళ్ళారు.

సాయంత్రం 5:00 గంటలకి దీపారాధన చేసి, ఉపన్యాసం ఇచ్చారు శ్రీగురూజీ. ప్రశ్నోత్తర రూపంలో జరిగింది

ఉపన్యాసం. 7:45 వరకు అయ్యింది ఉపన్యాసం. అనంతరం online లో ఉపదేశం పొందిన 18 మందికి మరల ఉపదేశం ఇచ్చి పరీక్ష చేసారు, 3 కొత్త వారికి ఉపదేశం ఇచ్చారు. శ్రీగురూజీ. అనంతరం 8:30 కి ఫలహారం చేసారు శ్రీగురూజీ, అమ్మగారు. అనంతరం మేమందరం ఫలహారం చేసాక, రంగనాయకమ్మ గారు శ్రీగురూజీ, అమ్మగార్లకి, నాకు, అప్పారావు గారికి బట్టలు పెట్టారు.

రాత్రి 10:00 కి మేమందరం తిలక్ గారింటికి వెళ్ళాము. అక్కడే విశ్రాంతి తీసుకుని, ఉదయం 3:00 కి లేచాము.

13/04/22

ఈ రోజు అమ్మగారి జన్మదినం. ఉదయం ప్రాణాయామం తరువాత గురుపూజ కు అన్నీ సిద్ధం చేసారు శరత్ మానస్య. గురువు గారికి, అమ్మగారికి ఫలహారం తయారు చేసారు నాగమల్లేశ్వరరావు గారు. ఈలోగా ఉపదేశం పొందాల్సిన వారు అందరూ సిద్ధంగా ఉన్నారు. వారి జాబితా కూడా సిద్ధం చేసాము. గురుపూజ అనంతరం శ్రీగురూజీ, అమ్మగార్ల ఫలహారం పూర్తయ్యింది. రెండు Batches లో 58 మందికి ఉపదేశం ఇచ్చారు శ్రీగురూజీ. ఆఖరులో, సద్గురు శ్రీశ్రీశ్రీ నిత్యానంద పరమహంసల వారి పరంపరలో శ్రీ పూర్ణానంద వారికి సేవ చేసిన శ్రీ రాధాకృష్ణమూర్తి గారికి, వారి కొడుకు కోడలైన ప్రభు, అపర్ణ దంపతులకి ఉపదేశంతో, గుంటూరు లో కార్యక్రమం పూర్తి అయినది. 11:30 కి గుంటూరు లో బయలుదేరాము.

దారిలో మార్టూరు లో ఆంజనేయులు గారింటికి ~~వెళ్ళి~~ లో అడుగుపెట్టి, ఒక 10 నిమిషాలు ఉండి మరల బయలుదేరాము. దారిలో శ్రీగురూజీ వారికి బాగా ఆకలి వేసింది (ఉదయం ఫలహారం సరిగ్గా చేయకపోవడం వలన). రోజూ గురువుగారి కోసం తినటానికి Black Rice పెట్టుకునే వాళ్ళం, ఈ రోజు మాత్రం పెట్టుకోలేదు.. అప్పటికే అమ్మగారు అంటూనే ఉన్నారు, "నాయనా ఈ రోజు మనం Black Rice పెట్టుకోలేదు, గురువు గారు ఖచ్చితంగా అడుగుతారు చూడు" అని. అన్నట్టుగానే శ్రీగురూజీ వారు అడిగారు. ఐతే ఎవరి గురుభక్తిని అనుసరించి ఇటువంటి సందర్భం వచ్చిందో, అది తెలిసింది. విజయవాడలో విశ్వనాథ్, మాధవి దంపతులు ఇచ్చిన

CHINA GROUND స్టేట్ దొరికింది. దానితో పాటు వైజాగ్ Devotee అయిన చక్రవర్తి గారిచ్చిన బెల్లంనువ్వుండలు దొరికాయి. ఇవి తిని శ్రీగురూజీ, అమ్మగారు చాలా సంతృప్తి చెందారు, వారి ఆకలి కూడా తీరింది. అప్పుడు శ్రీగురూజీ ఇలా అన్నారు, "నాయనా వారి గురుభక్తి ఎంత గొప్పదో చూసావా, అసలు నేను రోజుకి ఒక పూట మాత్రమే తింటాను, కానీ ఈ రోజు బాగా ఆకలి వేసింది, వారి గురుభక్తికి తగ్గ సందర్భం వచ్చింది, వారిచ్చిన వాటితో నా ఆకలి తీరింది" అని అన్నారు. ఎవ్వరినీ కూడా తక్కువ అంచనా వేయకూడదని నాకు అర్థం అయ్యింది. అందరిలోనూ ఉండేది గురువుగారేనని నాకు అప్పుడు ప్రస్ఫుటంగా తెలిసింది. ఇటువంటి సందర్భం కల్పించేది వారే, దానిని తీర్చే మనసు కూడా వారిదే.

మధ్యాహ్నం 2:30 కి నెల్లూరు శిష్యులు వెంకటరామిరెడ్డి గారింటికి చేరుకున్నాము. దంపతులిద్దరూ, మరియు డా|| వైదేహి గారు కూడా మాకోసం వేచియున్నారు. వెంకటరామిరెడ్డి గారు శ్రీగురూజీ-అమ్మగారికి పాదపూజ చేసి, శాలువాతో, పూలమాలలతో, నూతన వస్త్రములతో సత్కరించారు. శ్రీగురూజీ-అమ్మగారు వారిరువురినీ దీవించారు. (తరువాత భోజనం ముగించి కాసేపు విశ్రాంతి తీసుకున్నాము) అమ్మగారి పుట్టినరోజు సందర్భంగా కేకు తెప్పించి ఉంచారు, అమ్మగారు దానిని కట్ చేసి అందరికీ ఇచ్చారు. తరువాత భోజనం చేసి కాసేపు విశ్రాంతి తీసుకున్నాము. సాయంత్రం 5:00 కి దీపారాధన చేసి (వెంకటరామిరెడ్డి గారింట్లో) ఉపన్యాసం కోసం ధన్వంతరి మహాపిరమిడ్ కి బయలుదేరాము.

అక్కడ శ్రీగురూజీ-అమ్మగారిని ఘనంగా మేళతాళాలతో, పూలతో ఆహ్వానం పలికారు. సాయంత్రం 6:00 కి ఉపన్యాసం ప్రారంభించారు శ్రీగురూజీ, జ్యోతి ప్రజ్వలన అనంతరం. 7:30 వరకు సాగింది ఉపన్యాసం. అనంతరం 28 మంది ONLINE లో ఉపదేశం పొందినవారికి మరల ఉపదేశించి వారందరికీ పరీక్ష చేసారు శ్రీగురూజీ. రాత్రి 9:00 కి డా|| వైదేహి గారి ఆహ్వానం మేరకు వారింటికి ఫలహారం చేయుటకు వెళ్ళాము. దంపతులిద్దరూ సాదరంగా శ్రీగురూజీ-అమ్మగారిని ఆహ్వానించి చక్కటి రుచికరమైన ఫలహారం పెట్టారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు సమర్పించారు.

25

డా॥ వైదేహి గారి భర్త, Neuro Surgeon, ఆయన నెల్లూరులో Private Hospital లో పనిచేస్తున్నారు. ఆయన చాలా చలాకీగా మా అందరికీ service చెయ్యడం చూసి శ్రీగురూజీ వారిని ప్రశంసించారు. ఆ దంపతులిద్దరినీ శ్రీగురూజీ-అమ్మగారు ఆశీర్వదించారు. రాత్రి 10:00కి మరల వెంకటరామిరెడ్డి గారింటికి చేరుకున్నాము. అన్నీ సర్దుకుని 10:30 కి శ్రీగురూజీ-అమ్మగారు విశ్రాంతి తీసుకున్నారు.

నేను, నాగమల్లేశ్వరరావు గారు, కోటేశ్వరరావు గారు రాత్రి 11:00 కి మాకు బస ఏర్పాటు చేసిన హోటల్ కు వస్తుండగా ఒక విచిత్ర సంఘటన ఎదురైంది. మరునాడు వంటకోసం ఏదైనా ఆకుకూర, కాయగూర మరునాడు ఉదయం తెప్పించాలి అని అనుకున్నాము, కానీ Late అయిపోయింది ఎలాగా అని అనుకుంటూండగా, మా హోటల్ దగ్గరలో రాత్రి 11:00 కి అక్కడ కూరగాయల మార్కెట్ తెరచి ఉండటమే కాకుండా, అన్ని రకాల కాయగూరలు Fresh గా ఉన్నాయి. వెంటనే కావాల్సినవన్నీ కొనుక్కుని రూముకి వచ్చి విశ్రాంతి తీసుకున్నాము. చాలా విచిత్రంగా అనిపించింది. అంతే "కాగల కార్యాన్ని గంధర్వులే తీరుస్తారు" అన్న సామెత గుర్తుకువచ్చింది. ఆ పరమాత్మకి సంబంధించిన కార్యం కదా, ఏదైనా అవుతుందని రుజువైంది.

14/04/22

ఈ రోజు ఉదయం 4:30కి లేచి రెడీ అయ్యి మరల వెంకటరామిరెడ్డి గారింటికి 6:00 కి వచ్చాము. శరత్ మావయ్య పూజ ఏర్పాట్లు, నాగమల్లేశ్వరరావు గారి ఆధ్వర్యంలో మేమందరం వంట ఏర్పాట్లు పూర్తి చేసాము. సుమారు 100 కి పైగా ఉపదేశాలు ఉండటం వల్ల, కాస్త పెందరాళే గురుపూజ పూర్తి చేసుకుని 8:30 కి Pyramid హాలుకి వచ్చాము. అక్కడ చక్కగా అందరినీ వరుసలో కూర్చోబెట్టి, వారి వివరాలు నమోదు చేసుకుని, క్రమవరుసలో అందరినీ శ్రీగురూజీ వద్దకు ఉపదేశాలకి పంపించాము. ఆశ్చర్యంగా సుమారుగా 5-6 గంటలు పట్టాల్సింది, 3 గంటలలోనే కార్యక్రమం పూర్తయ్యింది. ~~[illegible]~~ శరత్ మావయ్య, మధు (నెల్లూరు శిష్యుడు) క్రమవరుసలో అందరినీ పంపించారు, నేను, కోటేశ్వరరావు గారు శ్రీగురూజీ-అమ్మగార్ల

115 మంది బ్రహ్మోపదేశం పొందారు. కార్యక్రమం ఆద్యంతం కూడా నిర్విఘ్నంగా అద్భుతంగా జరిగింది. శ్రీగురూజీ చాలా ఆనందించారు.

క్కన ఉండి, ఉపదేశం పొందిన వారికి ప్రసాదం (ఫలములు) శ్రీగురూజీ రికి అందించాం. బృందన అప్పారావు గారు, నాగమల్లేశ్వరరావు గారు వరం ప్రసాద్ గారు తదితర శిష్యులు ఉపదేశం పొందిన వారికి క్షలు ఇచ్చారు. ఇలా అందరూ వారి నిర్దిష్టమైన పనులలో ఉండి కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. 12:30 కి మరల వెంకటరామిరెడ్డి గారింటికి చేరుకుని, మధ్యాహ్నం భోజనం చేసి, 2:45 కి తిరుపతి బయలుదేరాము. ముందు రోజు అనుభవం మేరకు, Green Apple ముక్కలు, ద్రాక్ష పళ్ళు, జామకాయ ముక్కలు బాక్సులలో పెట్టి పట్టుకున్నాము. అక్కడ కొంత Luggage ను విడిచి పెట్టి విజయనగరం Parcel చెయ్యమని చెప్పి, మేము తిరుపతి బయలుదేరాము. నెల్లూరు లో కార్యక్రమం జయప్రదం అవడంలో వెంకటరామిరెడ్డి గారు, మధు గారు, డా|| శ్రీదేవి గారు ఎంతో కృషి చేసారు. వారందరినీ శ్రీగురూజీ ఎంతో మెచ్చుకుని ఆశీర్వదించారు. మధు గారు కూడా మాతో తిరుపతి వచ్చారు. సాయంత్రం 5:25 కి తిరుపతి ~~[illegible]~~ శిష్యులైన శ్రీబాలాజీ, కుసుమ దంపతుల ఇంటికి చేరుకున్నాము. సుమారు 20 మంది శిష్యులు మా కోసం ఎదురుచూస్తున్నారు. శ్రీగురూజీ - అమ్మగార్లని సాదరంగా ఆహ్వానించి, పూలమాలలతో సత్కరించారు. Bangalore నుండి రవికాంత్ గారు కూడా వచ్చియున్నారు ఆ సమయానికి. కాసేపు విశ్రాంతి తరువాత 16 మంది Online లో ఉపదేశం పొందిన వారిని పరీక్షించారు శ్రీగురూజీ. తరువాత ఫలహారం చేసారు. అక్కడ శిష్యులందరూ శ్రీగురూజీ - అమ్మగార్ల దర్శనం చేసుకున్నారు. 9:30 కి విశ్రాంతి తీసుకున్నారు. ముందుగా అనుకున్నట్లే, పూజ ఏర్పాట్లు శరత్ మావయ్యకి, వంట ఏర్పాట్లు నాగమల్లేశ్వరరావు గారికి అక్కడ ఉన్నవాళ్ళకి అప్పజెప్పడం జరిగింది.

5/04/22

ఈ రోజు ఉదయం 8:30 కి గురుపూజ పూర్తిచేసుకుని, 30 మందికి బ్రహ్మోపదేశం ఇచ్చారు, అలాగే 8 మందికి Online లో ఉపదేశం పొందిన వారికి కూడా ఉపదేశించారు. (12:30 భోజనం తరువాత కాసేపు విశ్రాంతి తీసుకుని) తరువాత చాలామంది శిష్యులు వచ్చి శ్రీగురూజీ - అమ్మగార్ల దర్శనం చేసుకుని, ఆశీర్వాదం పొందారు. వారిలో

* ఇది విన్న తరువాత, శ్రీవేంకటేశ్వర స్వామి (8) వారిని దర్శించటం బాహ్యంగా కాదని, నిత్యం మన భ్రూమధ్యమున అంతర్ముఖ ప్రాణాయామం ద్వారా సాధ్యమని తెలిసింది.

శ్రీకాళహస్తి వాస్తవ్యులు శివాజీ-పావని దంపతులున్నారు. వారు మరునాడు శ్రీగురుజీ- అమ్మగార్లని వారింటికి రమ్మని ఆహ్వానించగా, వారు సమ్మతించారు. 12:30 కి భోజనానంతరం కాసేపు విశ్రాంతి తీసుకుని 3-4 వరకు ప్రాణాయామం చేసుకుని, ఉపన్యాసం కొరకు తయారైనాము. 5:00 కి బయలుదేరి ఉపన్యాసం ఇచ్చే హాలుకి వెళ్ళాము. శ్రీగురూజీ- అమ్మగారికి పూర్ణకుంభంతో (ఆహ్వానం పలికి) మేళతాళాలతో, వేద మంత్రాలతో ఆహ్వానం పలికారు. జ్యోతి ప్రజ్వలన తరువాత వారిరువురికి మంగళహారతి ఇచ్చారు. ఆ దృశ్యం కన్నుల పండువగా నున్నది. ఆ తరువాత శ్రీగురూజీ ఉపన్యాసం ఇచ్చారు. శ్రీవేంకటేశ్వరస్వామికి ఉండే శంఖం - ప్రాణాయామం చేస్తుండగా వచ్చే నాదం అని, చక్రం - ప్రాణాయామం చేయగా కనపడే జ్యోతి అని, తిరునామం - ఇడ, పింగళ నాడులను ఏకం చేసి సుషుమ్న గుండా ప్రాణాన్ని పైకి తీసుకెళ్ళడానికి ప్రతీకయని చెప్పారు.* వచ్చిన శిష్యులలో ఒకరు శ్రీ ప్రతాప రెడ్డి గారు (Retired SBI Zonal Manager) వారి అనుభవాన్ని చెప్పారు. సుమారు 72 సంవత్సరాల వయస్సులో ఈ బ్రహ్మవిద్య దొరికిందని, ఇది అత్యున్నతమైన విద్యయని, ఆయనకి కలిగిన అనుభూతిని నిలకడ అయిన ఆరోగ్యం గూర్చి చెప్పారు. అనంతరం ఉపన్యాసం ముగిసిన తరువాత ఇంటికి చేరుకుని ఫలహారం చేసి విశ్రాంతి తీసుకున్నాము.

16/04/22

ఈ రోజు ఉదయం కూడ 8:30 కల్లా గురుపూజ పూర్తిచేసుకుని, ఉపదేశములకు సిద్ధమయ్యారు శ్రీగురూజీ. ఎప్పటిలాగే ఎవరికి కేటాయించిన పనులలో వారు నిమగ్నులైనున్నారు. 70 మందికి బ్రహ్మోపదేశం ఇచ్చారు గురుదేవులు. వారు ఎంతో అవలీలగా పూర్తి చేసారు. ఇది అద్భుతం, అనితర సాధ్యం, ఇంత మందికి ఎక్కడ విశ్రాంతి లేకుండ బ్రహ్మోపదేశం ఇవ్వడం, ఉపన్యాసం ఇవ్వడం, వారికి వారే సాటి. ఉపదేశములు పూర్తయ్యేసరికి 12:30 అయ్యింది. మేము మామూలుగా అయితే ఈ రోజు మధ్యాహ్నం భోజన సమయానికి నెల్లూరు వెంకటరామిరెడ్డి గారింటికి వెళ్ళాలి, ఆయన అక్కడ ఏర్పాట్లు కూడ చేసారు. కానీ ఇక్కడే తిరుపతిలో 12:30 అయిపోయింది. ఇదిలా ఉండగా మేము తిరుపతిలోనే భోజనం చేసి 2:00 కి ప్రయాణం సాగించాము, వెళ్ళేట అనంతరం. అక్కడ శిష్యుల గురుభక్తి చూసి ఆశ్చర్యం వేసింది. అందరిలోనూ గురువు గారే కనిపించారని చెప్పడం -

అతిశయోక్తి కాదు. వారందరినీ శ్రీగురూజీ - అమ్మగారు దీవించి, ప్రసాదం ఇచ్చారు. మధ్యాహ్నం 2:15 కి మేము తిరుగు ప్రయాణం అయ్యాము. 2:45 కి శ్రీకాళహస్తి లో శిష్యులైన శివాజీ-పావని వాళ్ళ ఇంటికి చేరుకున్నాము. Structural Engineer అయిన శివాజీ గారు, ఆయన ఇంట్లో పైన కట్టుకున్న PYRAMID లోకి మమ్మల్ని తీసుకెళ్ళారు. PYRAMID లో గొప్పతనాన్ని చెప్పారు. పిరమిడ్ లో మధ్య భాగంలో KING'S CHAMBER దగ్గర అపాన బలం ఎక్కువగా ఉంటుందని, అందుకు ప్రాణాయామం అక్కడ చేస్తే చాలా బాగా వస్తుందని చెప్పారు. అనంతరం శివాజీ గారి అమ్మగారు, అత్తగారికి బ్రహ్మోపదేశం ఇచ్చారు. తరువాత శివాజీ గారు మమ్మల్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవార్ల దర్శనానికి తీసుకెళ్ళారు. ఎంత జనం ఉన్నప్పటికీ మాకు DIRECT గా దర్శనం లభించింది. ఆ పార్వతీ పరమేశ్వరులే శ్రీ గురూజీ - అమ్మగార్ల రూపంలో వచ్చి మమ్మల్నందరినీ తీసుకెళ్ళి దర్శనం చేయించినట్లుంది. దర్శనానంతరం వేద ఆశీర్వచనం కూడా అయ్యింది. 3:45 కి మరల ప్రయాణం ప్రారంభించాం. 5:20 కి నెల్లూరు వెంకటరామిరెడ్డి గారింటికి చేరుకున్నాము. అక్కడ వాళ్ళ అమ్మ, నాన్నగారు ఉపదేశం కోసం సిద్ధంగానున్నారు. వారిద్దరికీ బ్రహ్మోపదేశమిచ్చి, మాకు రాత్రికి కావాల్సిన ఫలహారం (Pack చేసి సిద్ధంగా ఉంచిన) తీసుకుని 6:05 కి విజయవాడ బయలుదేరాము. 8:00 కి ఒంగోలు దగ్గరలో ఆగి ఫలహారం చేసి, 10:30 కి విజయవాడ లో పద్మ గారింటికి వెళ్ళాము. అక్కడ జ్యోతిప్రజ్వలన చేసి, మంగళహారతి ఇచ్చి, ఒక 10 ని॥లు కూర్చుని, భవానీపురం ఆశ్రమానికి 11:00 కి చేరుకున్నాము. 11:30 కి శ్రీగురూజీ అమ్మగారు విశ్రాంతి తీసుకున్నారు.

17/04/22

ఈ రోజు ఉదయం 8:00 కి గురుపూజ ప్రారంభించి, ఫలహారం చేసి 10:45 కి రాజానగరం దగ్గర కల్వచర్ల లోని ధ్యాన జగతి PYRAMID కు బయలుదేరాము. శరత్ మావయ్య, నాగమల్లేశ్వరరావు గారు, కోటేశ్వరరావు గారు శివరాంప్రసాద్ గారు విజయవాడలో ఉండిపోయారు. వారందరూ గురుసేవకు ఎంతో సహకరించారు. వారందరి సహకారంతో దిగ్విజయంగా సాగింది మా యాత్ర. వారందరూ అదృష్టవంతులు, శ్రీగురూజీ - అమ్మగారి సేవలో పాల్పంచుకున్నారు. మధ్యాహ్నం 2:00 కి కల్వచర్ల లోని ధ్యానజగతి PYRAMID కు చేరుకున్నాము. భోజనానంతరం శ్రీగురూజీవారు ఉపన్యాసం ఇచ్చారు. ప్రాణాయామం యొక్క

విశిష్టతను మరొకసారి ఉద్ఘాటించారు. తరువాత 11 మందికి బ్రహ్మోపదేశం ఇచ్చారు. మరల 6:00 కి విశాఖపట్నం బయలుదేరాము. దారిలో 7:00 కి తుని దగ్గర నాగేశ్వరరావు గారు మాకు ఫలహారం Pack చేసి రోడ్డుమీద సిద్ధంగా ఉన్నారు. ఆయన గురువు గారిని చూస్తుండగా వారి దర్శన ప్రాప్తి కలిగినందుకు చాల సంతోషంగా ఉన్నారు, అంతియే కాకుండా, వాళ్ళ పాప 10th క్లాస్ పరీక్షలకు ఆశీర్వదించమని శ్రీగురూజీ-అమ్మగార్లని అడుగగా వారిరువురు ఆశీర్వదించారు.
దారిలో 7:30 కి వెంపాడు టోల్‌గేట్ దగ్గర ఆగి ఫలహారం చేసాము. నాగేశ్వరరావు గారు ఫలహారంతో పాటుగా 2ltr bottle లో కొబ్బరినీళ్ళు కూడా తెచ్చారు. శ్రీగురూజీ ముందే చెప్పారు, నాయనా చూడు నాగేశ్వరరావు కొబ్బరినీళ్ళు తెస్తాడు అని అన్నారు, చెప్పినట్లుగానే ఆయన తెచ్చారు. ఫలహారం అయ్యిన తరువాత నాకు, అప్పారావు గారికి చెరో 2 గ్లాసుల కొబ్బరినీళ్ళు ఇచ్చారు.
అది సేవించి తిరిగి 8:00 కి ప్రయాణం ప్రారంభించాము. హైవే మీద వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం చేత మేము మధురవాడ శ్రీగురుజీ వారింటికి చేరుకునేసరికి 10:30 అయ్యింది. మొత్తానికి యాత్ర సుఖాంతం అయ్యింది. ఆఖరులో శ్రీగురూజీ వారు నన్ను ఆలింగనం చేసుకున్నారు, నాకు ఆనందంలో ఆనందభాష్పాలతో పాటు కాస్త భయం కూడా వేసింది. మొత్తానికి వారు ఆనందంగా ఉన్నారు, అది చాలు నాకు.

అసలు (~~ఆలోచిస్తే~~) నాకు ఈ అవకాశం ఎలా వచ్చిందని ఆలోచిస్తే అప్పుడు స్ఫురించింది నాకు. ఈ సారి అఖండప్రాణాయామ యజ్ఞంలో ఒక్క శుక్రవారం తప్ప మిగిలిన శుక్రవారాలన్నింట్లో రాత్రి ఖచ్చితంగా 5-6 గంటలు క్రమంతప్పకుండా ప్రాణాయామం చెయ్యటం వలనేనని నాకు (తెలిసింది) అనిపించింది. ఇది శ్రీగురూజీ వారే చెప్పారు కూడా, మా ప్రయాణం ముందు రోజు ఆదివారం నాడు అమ్మగారు శ్రీగురూజీ వారిని అడిగారు నాగురించి, "ఏమండీ మన అప్పా Driving చేస్తూ మనతో ఉండగలడా, REST సరిపోతుందా" అని, అడుగగా, శ్రీగురూజీ వారు ".మన అప్పా చెయ్యగలడు, ఈ సారి అఖండప్రాణాయామంలో continue గా రాత్రి 9:30/10:00 నుండి 2/3 వరకు ప్రాణాయామం చేసాడు కదా, ఇది కూడా చెయ్యకలడు" అని అన్నారు. అలా అనడంతో, నాకు కూడా ఎక్కడో ఉన్న సందేహనివృత్తి అయ్యింది. అసలు అదే నాంది.
నాకు ఏనాటినుంచో ఉన్న రెండు కోరికలు నేటితో తీరినవి, శ్రీగురూజీ వారి దయతో. అవి ఏమిటంటే, శ్రీగురూజీ వారితో సంపూర్ణంగా యాత్ర

చెయ్యడం, రెండవది, నేను స్వయంగా వారిని తీసుకెళ్ళడం. ఈ రెండూ ఒకేసారి సిద్ధించడం నాకు చాలా ఆనందంగా ఉంది. అంతేకాకుండా ఈ యాత్ర (మొత్తం) ఆద్యంతం కూడా ఎక్కడా కూడా అలసట అన్నదే లేదు. వారికి సేవ చెయ్యడం ఎన్నో జన్మల అదృష్టం. వారిరువురూ నాపై చూపించిన ప్రేమ, ఆదరణ చూస్తుంటే తల్లిదండ్రుల వలె, కాదు కాదు, అంతకంటే ఎక్కువగా అనిపిస్తోంది. 20 సంవత్సరముల క్రితం 2003 లో, నేను MBBS లో join అయ్యే ముందు, శ్రీ గురూజీ వారు DMHO గా విజయనగరం లో వారు ఉంటున్నప్పుడు వారికి సేవ చేసిన రోజులు గుర్తుకువచ్చాయి. నా ఆనందాన్ని వర్ణించలేను. ఈ జన్మకు ఇది చాలు అని అనిపించింది. కానీ మరల ఇటువంటి అవకాశం కావాలని అనిపిస్తోంది. అసలు ఈ వారం రోజులు ఒక్క క్షణంలా గడిచిపోయింది. తలచుకుంటే ఏదో కలలా అనిపిస్తోంది. వారికి సేవచేసే అవకాశం కల్పించినందుకు వారికి ఎలా కృతజ్ఞతలు తెలపాలో అర్థం కావట్లేదు. వారిరువురికీ మనస్ఫూర్తిగా శతకోటి నమస్కారములు. ఇంకా మనసులో చాలా చెప్పాలని ఉన్నా బయటకు చెప్పలేకున్నాను. మొత్తం అందరిలోనూ గురువు గారే దూరి ఇవన్నీ చేయించినట్లుగా అనిపించింది.

ఆత్మనమస్కారములతో

అప్పు
(డా|| సుబ్రహ్మణ్య హరి కిషన్)





# యోగ జీవన తరంగిణి April 2022 Issue

**Sri Swamy Ramananda Siddha Yogajnana Ashramam**

Kamannavalasa– 535578. Donkinavalasa via, Badangi mandal,

Vizianagaram Dist, Andhra Pradesh, India

His Holiness Sadguru Sri SWAMI RAMANANDA PARAMAHAMSA had established this Ashramam in 1965 as Sri Siddhayogi Dr. Swamy Antarmukhananda as peethadhipati.

All are welcome to join Antarmukha Worldwide Movement (AWM) the inward and upward journey.

**SRI SWAMY RAMANANDA SIDDHAYOGA JNANASHRAMAM, KAMANNAVALASA. AP. INDIA +91 94926 19215 India +1 713 540 6310 USA**

**January**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

**February**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | | | | | |

**March**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

**April**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

**May**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

**June**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

**July**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | | | | | | |

**August**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

**September**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | |

**October**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

**November**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

**December**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**2022 EVENT CALENDER**

**Please call before coming to Akhanda Pranayama**
**+91 94926 19215 India**

| | |
|---|---|
| Jan 1 | Akhanda Pranayama starts – ending March 21st |
| Mar 9 | Sri Swamy Ramananda Paramahamsa vari 30th Mahasamaadhi Aaraadhana |
| Mar 21 | Sri Swamy Ramananda Paramahamsa vari 121 Janmadinotsavam |
| May 6 | Sri Aadi Shankaraachaarya Janmadinotsavam |
| Jun 21 | Sri Swamy Shivananda Paramahamsa vari 73rd Mahasamaadhi Aaraadhana |
| Jul 13 | Sri Vedavyaasa Janmadinotsavam (Guru Poornima) |
| Aug 20 | Shri Krishna Jayanthi |
| Sep 8 | Siddhayogi Dr. Swamy Antarmukhananda Guruji vari Janmadinotsavam |
| Oct 28 | Akhanda Pranayama starts ends December 7th |
| Dec 7 | Shri Swamy Shivananda Paramahamsa vari Janmadinotsavam |

Every human being is eligible to practice this irrespective of gender, caste, creed and religion and attain good health and liberation or mukti, the very purpose of this human life, as ordained in the scriptures.

The Prophets of all the religions did the same Yogam, purifying body and mind simultaneously but, as time went by their followers could not practice it properly, leading to diversification of mind and resulting in baseless and unscientific corrupted processes.

The antarmukha movement is to revive internal pranayama(Brahma Vidya) in its true form, in accordance with ancient scriptures like Bhagavad-Gita, Upanishads, Bible, Quran etc. "Srutya, Yuktya, Swanubhootva" This Yogam generates mental energy by internal churning (friction) of vital force (prana sakti) where we get sound (Om) and subtle energy in the form of heat, called 'yogagni'.

Yogam is quite different from Yoga. Yogam is both for physical health and for purification of mind. (Sound Health and Sound Mind). Easy to practice without touching the nose with the fingers, unlike in Hatha Yoga, where forced pressure is applied on the mind. This Yogam is named as SIDDHA YOGAM taught from a Guru to disciple through initiation.

Yogam stimulates all cells of the brain with pure oxygenated blood. Impure brain will give rise impure ideas, which is the source for superstitious (false impressions) which in turn misguides the true seeker away from attaining the spiritual heights.